# ఇంకెప్పుడో ఈ మూడుముళ్ళో

అభాచంద్



అలసిపోయిన శరీరాలకి ఆటవిడుపు లాంటి ఓ ఆదివారం ఉదయం చిరాగ్గా అటు యిటూ తిరగసాగాడు సుబ్బరాజు. స్నేహితులమీద విసుక్కున్నాడు. ఎన్ని విధాలు ప్రయత్నించినా వాళ్ళు లేవలేదు.

'శంకరా! అభయంకరా! భక్తవశంకరా! మేలుకో స్వామీ! హోటలువాడు నీ రాకకోసం ఎదురుచూస్తున్నాడు. చాకలివాడు బట్టలు తెచ్చాడు. అప్పారావు అయిదు రూపాయలకోసం వచ్చాడు. తొందరగా లేచి వారికి విముక్తి కల్గించుస్వామి!' అని స్తోత్రం చేశాడు సుబ్బరాజు. యోగనిద్రలో ఉన్న ఉమాశంకరునిలా నిశ్చలంగా అలాగే పడుకొన్నాడు శంకరం.

'గోపాలా! కరుణాలవాల! గోపికాలోల! యింక లే స్వామీ! కుంభకర్ణునితో పోటీ వంటికి అంత మంచిదిగాదు. యికనైనా మమ్మనుగ్రహించు దేవా!' అంటూ వినమ్రుడై నిలిచాడు.

గోపికా మానసచోరుడిలా ఓ ఫోజువేసి అటు తిరిగి పడుకున్నాడు గోపాలం.

తన ప్రార్థనలకు వాళ్ళు ప్రసన్నులు కాకపోవటంతో కుపితుడై ప్రక్కవాళ్ళకు వినబడకుండా వచ్చినంతవరకు యింగ్లీషులో తిట్టాడు సుబ్బరాజు.

అంత మాత్రానికే లొంగే ఘటాలు కావుగనుక వాళ్ళు అలాగే నిద్రపోసాగారు. యింకో పది కేకలవరకువేసి యింక లాభం లేదనుకొని ఓ టంబ్లర్‌తో నీళ్ళుతెచ్చి ముసుగులుతీసి వాళ్ళ మొహాలమీద జల్లాడు.

'ఏం గొడవరా సుబ్బా! తెల్లవారక ముందే మొదలుపెట్టావ్!' అని గొణుక్కుంటూ, విసుక్కుంటూ లేచాడు శంకరం.

'తొమ్మిది గంటలయితే యింకా తెల్లవార లేద్రటా మీకు! కాస్త మొహం కడుక్కొని కాఫీ తాగటానిక్కూడ బద్ధకమేస్తటా?'

'ఏడిచావు లేవోయ్! యివ్వాళ ఏదో పీడకలవచ్చి లేచావుగాని ఆదివారం పూట ఎప్పుడైనా సూర్యోదయాన్ని చూసావురా నువ్వు?' ప్రక్కమీదనుంచి లేస్తూ ఘాటుగా అంటించాడు గోపాలం.

'యింతకీ నువ్వు అప్పుడే ఎందుకులేచి కూర్చున్నావ్?' పంజాయిషీ అడిగాడు శంకరం.

వోరి మతిమరపు సన్నాసులూ! యివ్వాళ

రాయ్ పిక్చరుకి వెళదామనుకున్నాం గదరా! శ్యామల కూడ వస్తానంది. రాత్రి అనుకొన్నది పొద్దునే మరచి పోతే మీరు సంసారం ఏమి చేస్తారురా?' మరచి పోకుండా ఉండటం సంసారం చేయటానికి ముఖ్యమైన క్వాలిఫికేషన్‌లా నొక్కి మాట్లాడాడు సుబ్బరాజు.

'నిజమేరోయ్! పదకొండుకేగా పిక్చరు మొదలు పెట్టేది! ఒరేయ్, సుబ్బూ! మనమ్మల్ని కొంచెం ముందుగా లేపగూడదురా! నువ్వెప్పుడూ యింతేరా!' తప్పు సుబ్బరాజుదే అన్నట్టు అతని వంక చూశాడు గోపాలం...

'వోరి! కృతఘ్నుడా! అరగంట సేపు శ్రమపడి మిమ్మల్ని లేపితే కనీసం ఒక్క థాంక్స్ అయినా చెప్పకుండా నన్ను పొద్దున్నే యింతలేసి మాటలంటావురా? అసలు నీలాంటి వాడికి సహాయం చేయటం నాదే తప్పురా!' అంటూ అతని మీద విరుచుకు పడ్డాడు సుబ్బరాజు.

'ఒరేయ్! మీరు తీరిగ్గా తర్వాత పోట్లాడుకుందురుగాని, ప్రస్తుతానికి వాయిదావేసి, యివ్వాళ మనకి 'స్నాన యోగం' ఉందో, లేదో చూడండి. ఆలస్యం అయితే యింటర్వెల్‌కి కూడ చేరుకుంటామో లేదో!' హెచ్చరించాడు శంకరం.

ఆదివారం కావటం వల్ల ఉన్న ఒక్క బాత్‌రూమ్ ముందు చిన్న క్యూ ఏర్పడింది. 'ఆయిల్ బాత్' అంటూ ప్రతివాడు అరగంట తీసుకోవటంతో 'క్యూ' పెరిగి పెద్దదయింది.

అందువలన క్యూలో ముందున్నవాళ్లను యిన్ఫ్లుయన్స్ చేసి ఒకడు, బయట ఉన్న పంపుదగ్గర ఒకడు, నీళ్లుపైకి తెచ్చుకొని ఒకడూ, ఎలాగైతేనేం ముగ్గురూ 'స్నానాలు చేసేం' అనిపించారు.

ఖరీదైన స్నోపైన, సువాసనగల పౌడరు పూసి, నాల్గుసార్లు తలదువ్వుకొని, పదిసార్లు అద్దంలో చూసుకొని ఎలాగో సంతృప్తిచెంది రూముకి తాళంవేసి బయలు దేరారు ముగ్గురూ.

టిఫిన్, కాఫీ తీసుకొని కోఠీ బస్‌స్టాపు చేరుకున్నారు. బస్సు ఎంతసేపటికి రాలేదు. వచ్చే సూచనలు కూడ లేవు. ఆ వేళ ఎందుకో జనం రద్దీగా ఉన్నారు.

'హైదరాబాదులో ఉద్యోగం దొరకటం కంటే యిల్లు దొరకటం కష్టం. యిల్లు దొరకటం కంటే బస్సు దొరకటం మరీ కష్టం' అని ఓ అనుభవజ్ఞుడు చెప్పిన విషయం వాళ్లు గుర్తుకు తెచ్చుకొని అట్టే బాధపడకుండా 'క్యూ'లో ఎండలో నిలబడి సిగరెట్లు తాగుతూ యింగ్లీషులో మాట్లాడుకో సాగారు.

కాస్సేపటికి సిగ్గుపడుతున్న పెళ్లికూతురిలా బస్సు నెమ్మదిగావచ్చి సగం 'క్యూ'ని లోపల వేసుకొని వెళ్లింది. త్రయం అలాగే నిలబడి ఉన్నారు ఏమి చేయలేక. వాళ్ల అదృష్టాన్ని పరీక్షిస్తున్నట్టుగా మరో 'డబుల్‌డెక్కరు' వచ్చింది. క్యూ చెల్లాచెదరయింది. చిన్నసైజుకుస్తీ పట్టి శంకరం, గోపాలం ఎక్కగలిగారు గాని సుబ్బరాజు ధైర్యం చేయలేక పోయాడు.

'ఓరేయ్ దిగిరండిరా! యింకో బస్సులో వెళదాం' అని కేకలు వేశాడుగాని బస్సు ఎక్కటానికి ప్రయత్నించలేదు. చేసేదిలేక వాళ్లిద్దరుగూడ బస్సుదిగి సుబ్బరాజుని చీవాట్లు పెట్టారు. అతని మొహం నయాపైసా అంత అయింది. అతను ఆ మూడ్‌లో ఉండగానే మరో బస్సు వచ్చింది. ముందు సుబ్బరాజు ఎక్కేలా చూచి తర్వాత వాళ్లుకూడ ఎక్కారు.

* * *

కాకినాడలో పంచవర్ష ప్రణాళికలాంటి యింజనీరింగు విద్యను విజయవంతంగా ముగించి ఉద్యోగాన్వేషణార్థమై హైదరాబాదుమీద దండెత్తి విజయాన్ని పొందిన వాళ్లు వాళ్లుముగ్గురూ.

సన్నగా ఉండే సుబ్బరాజుకి 'భారత్' భారీ విద్యుత్ పరికరాల సంస్థలో ఉద్యోగం

డాక్టర్ కబుర్లు

## వంకరపోయిన సెప్టమ్


ఎందరికో పయి బాధ ఉందని డాక్టర్లు పరీక్ష చేసి చెపుతూ ఉంటారు. ఆపరేషను చేసుకోమని కూడా సలహా ఇస్తారు.

నిజానికి మనకి రెండు ముక్కులు! ఒకటి ఎడమ వయిపు. రెండవది కుడి వయిపు. వీటి మధ్య ఒక రకమయిన 'గోడ' ఉంటుంది. దీనినే 'సెప్టమ్' అంటారు. ఇది కొంత ఎముక, కొంత కార్టిలేజి కలిసి ఉంటుంది. (కొనభాగంలో కార్టిల్‌జి ఎక్కువ.)

ఇది నేరుగా ఉండాలి. కాని, ఎన్నో కారణాల వల్ల—దెబ్బల వల్లా కావచ్చు!- ఇది పక్కకి వంగినా వంగచ్చు. బాగా పక్కకి వంగితే ఊపిరి తియ్యటం కష్టం అవుతుంది.

కొన్ని సమయాలలో వంకర బదులు 'గోడ'కి ఒక వయిపు భాగం మందం కావచ్చు. అప్పుడూ శ్వాస కష్టమే! ఈ దళసరితనాన్ని తీసినప్పుడు ఆ శస్త్రచికిత్సని 'సబ్ మ్యూకస్ రిసెక్షన్' అంటారు.

వంకర అధికంగా లేకపోతే




పెద్ద ఇబ్బంది ఉండక పోవచ్చు. అటువంటప్పుడు ఆపరేషన్ చెయ్యక పోయినా ఫరవాలేదు. ప్రమాదం ఏమీ ఉండదు!

హెచ్. ఎల్. హెర్సన్‌సోన్
(కాపీరయిటు)

...రికింది. పొద్దున్నే లేచి అన్ని కార్యక్రమాలు ముగించుకుని ఎవరూ లేవక ముందే ఆఫీసు బస్సుకోసం పరిగెత్తటం అతని దినచర్య. ఆఫీసులో వర్కుకూడ 'హెవీ'గా ఉండటంవల్ల సాయంత్రం నీరసంగా రూముకి చేరేవాడు. అతను తక్కువ మాట్లాడుతాడు. ఎక్కువ వింటాడు. ఆడపిల్లలాగ సున్నితమైన మనస్తత్వం గలవాడు.

శంకరం మూడు పయాన్నైగల బిళ్ళగ భారీగా కన్పించినా తేలికైన హృదయం కలవాడు. సన్నపడటానికి ఏవో బిస్కెట్లు కూడ తిన్నాడు. కాని ఫలితం కన్పించలేదు. అతను పి. డబ్ల్యు. డి. లో పని చేస్తున్నాడు. ముగ్గురిలో కొంచెం పెద్ద మనిషిలా చెలామణి అవుతుంటాడు.

గోపాలంది చక్కటి పర్సనాలిటీ. అందంగా, ఆనందంగా ఉంటాడు. వీలైనప్పుడల్లా చేతిలో ట్రాన్సిస్టరు పట్టుకు తిరుగుతుంటాడు. సినిమాలకు ఫంక్షన్సుకు ఎక్కువగా వెళ్తుంటాడు అతను యేదో ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు.

ప్రతి నెలా నాల్గువందల చిల్లరకు జేబులో వేసుకుంటున్నారు కనుక హైదరాబాదులో ధరలు ధరను విడిచి ఆకాశం అంటుతున్నా వాళ్లకు బాధనిపించలేదు.

* * *

ఓరోజు పొద్దున్నే టెర్రేస్‌మీద పేపరు చదువుతూన్న సుబ్బరాజు ఓ పొలి

# ఒక పువ్వు...

కేక వేశాడు. పేపరులో మంచి ఉద్యోగం కోసం ఎడ్వర్టైజుమెంటు పడినా, లేక ఏదైనా మంచి సినిమా ఉన్నా అలా కేకే యటం అతనికి అలవాటు. అందువలన మిగతా యిద్దరు పట్టించుకోలేదు. కాని సుబ్బరాజు మరో రెండుకేకలు సీరియస్‌గా వేసేసరికి ఏదో విశేషం ఉందని పైకి వెళ్లారు.

సుబ్బరాజు తదేకంగా చూస్తున్నాడు. పేపరువంక కాదు ఎదురుగాఉన్న మేడవైపు.

వాళ్లిద్దరుకూడ అటు చూశారు. కాని చెప్పుకో తగ్గదేమి కన్పించలేదు.

'ఎందుకురా! అలా గావుకేకలు పెడతావ్? నవల మంచి సస్పెన్స్‌లో విడిచి వచ్చాను' కోపంగా ప్రశ్నించాడు గోపాలం.

'అసలింతకూ సంగతేమిటో చెప్పవేరా సన్నాసీ! అవతల నాకు బోలెడు పని ఉంది'

చిరాగ్గా అన్నాడు శంకరం.

'అంత తొందరపడితే ఎలారా అబ్బాయిలూ! కొంచెం వోపికపట్టండి. అసలేం జరిగిందంటే అలవాటు ప్రకారం నేను మంచాని పేపరు చూస్తున్నాను. అంతలో ఏదో చప్పుడయితే చూద్దును గదా! ఆ మేడమీద వో మెరుపు మెరిసింది' నాకళ్లు చెదిరాయి. ఒళ్లు ఝల్లుమంది. మనసు తల్లడిల్లింది'అంటూ చెప్పుకుపోబోయాడు సుబ్బరాజు.

'మా ఖర్మ కాలింది. వెధవ సస్పెన్సూ నువ్వూనూ! అందుకే డిటెక్టివ్ నవలలు చదవొద్దురా అని చెబుతూంట. యింతకీ అసలు విషయం చెప్పక యీ ఉపోద్ఘాతం అంతా ఏమిట్రా' అంటూ విరుచుకు పడ్డాడు శంకరం.

'ఓరి సన్నాసులూ! లెక్కలు చేసి చేసి మీ మెదడులు మొద్దుబారాయిరా! లేకపోతే యిదేమన్నా హైహార్స్ చేసిన థీరమ్ అర్రగా గబ గబా అప్పచెప్పటానికి. యిది వో అనుభవంరా! తీయని అనుభవం. 'పొయటిక్'గా చెప్పాలి గాని 'ప్రో 'లో చదివేయగూడదు.'

సరే ఆలోచించుకొని 'పొయటిక్'గానో 'డిప్లమాటిక్' గానో రేపు చెబుదువుగానిలే మేము ప్రస్తుతానికి సెలవు తీసుకుంటాం' అంటూ అడుగు ముందుకు వేయబోయాడు గోపాలం.

కాని అడుగు ముందుకు పడలేదు. ఓ కిల కిలా రావం వాళ్ల చేతలకి, మాటలకి ఫుల్‌స్టాపు పెట్టింది.


సుబ్బరాజు మాటల్లో నిజం దాక్కొన్నట్టు అనిపించింది వారికి. బొమ్మల్లాగా నిలబడ్డ వాళ్లను చూసి సిగ్గుపడి లోపలకు పోయింది ఆ కిలకిలా రావం.

కాస్సేపటికి తేరుకున్నారు ముగ్గురూ. ఎప్పుడూ లేనిది ఆ మేడలో అంతటి సౌందర్యవతి ఎలా ప్రత్యక్షమైనదా అని ఆశ్చర్యపడ్డారు.

'ఏరా సుబ్బా ఎవర్రా ఆ మెరపుతీగె? ఏం చేస్తోంది? ఎప్పట్నించి యిక్కడ ఉంటోంది? పేపరువంకతో నీవు పైకి వచ్చి చేసే నిర్వాకం యిదా? యిన్నాళ్ల నుంచి మాకు తెలియకుండానే గ్రంథం నడుపుతున్నావుగా!'

అసూయ ధ్వనించే కంఠంతో అన్నాడు గోపాలం.

'ఓరేయ్! ఆవిడేమన్నా మా మేనమామ కూతురా! మా ఊరు అమ్మాయా! యీ వివరాలన్నీ నాకు తెలియడానికి... అయినా నాకూ యివ్వాళే కన్పించింది. వెంటనే మిమ్మల్ని పిలిచాను. అసలు విషయం తెల్సుకోకుండానే నేనేదో అంతా స్వంతం చేసుకున్నట్టు మాట్లాడుతావేం!' అంటూ విరుచుకుపడ్డాడు సుబ్బ



రాజా.

'కోప్పడకురా సుబ్బా ! గోపు ఏదో సరదాగా అన్నాడు. అంతమాత్రానికే దూర్వాసుడి వారసుడిలా మండిపోతావేరా ?' సముదాయిస్తూ అన్నాడు శంకరం.

గోపాలం ఏదో అనబోయాడు. ఆమె మళ్ళీ సీనులోకి రావటంతో ముగ్గురూ చేతలుడిగి అటు చూడసాగారు.

ఆమెకు పద్దెనిమిదేళ్ళుంటాయి. సన్నగా, నాజూగ్గా ఉంది. ఎర్రటి ఛాయ ఏ అలంకరణ లేకుండానే అందంగా ఉంది. ముఖంలో ఏదో అలసట కన్పిస్తూంది.

బక్కెట్‌లో బట్టలు తీసుకొచ్చి ఆరవేస్తూంది.

'నళినీ ! యిలారా అమ్మా ఒక్కసారి' అని లోపలనుంచి కేక రావటంతో ఆమె గబ గబా వెళ్ళిపోయింది.

'నళిని' నామాన్ని జపించసాగారు ముగ్గురూ. నళిని మళ్ళీ బయటకు రాలేదు.

నిరీక్షించి నిరీక్షించి క్రిందికి దిగి వచ్చేశారు ముగ్గురూ.

ఇదివరకు రూముకి ఆలస్యంగా వచ్చే గోపాలంకూడ యీ మధ్య తొందరగా రావటం మొదలెట్టాడు. సాయంత్రం అవటంతో చక్కగా మేకప్ చేసుకొని చల్లగాలి కోసం అన్నట్టుగా మేడపైకి చేరేవారా ముగ్గురూ. చుట్టుప్రక్కల వీళ్ళను గమనించే అవకాశం ఎవ్వరికి లేదుగనుక నిర్భయంగా సంచరించేవాళ్ళు.

నళిని బయటకు వచ్చినప్పుడు సుబ్బరాజు పాటలు పాడేవాడు. గోపాలం యింగ్లీషులో మాట్లాడేవాడు. శంకరం తదేకంగా చూసేవాడు.

వాళ్ళు తమ ప్రేమని ఎన్నో విధాల వ్యక్తపరచేవారు. కాని వన్‌వే ట్రాఫిక్‌లా అటునుంచి ఎలాంటి రెస్పాన్స్ రాలేదు. నెగటివ్‌గా కూడా రాలేదు గనుక వాళ్ళు నిరుత్సాహ పడకుండా తమ శాయశక్తులా ప్రయత్నించేవారు.

*　　*　　*

ఒకరోజు సుబ్బరాజు ఆలస్యంగా బయలుదేరడం వల్ల ఆఫీసుబస్సు మిస్సయ్యాడు. యిదివరకటిలా బాధపడకుండా రూముకి తిరిగొచ్చి బట్టలు మార్చుకొని పైకి వెళ్ళాడు.

అప్పటికే యిద్దరూ డ్యూటీలో ఉన్నారు. అతనిని చూసి విషయం తెల్సుకొని 'వీడు రోజల్లా యిక్కడే మకాం వేస్తాడు కాబోలున'ని భయపడ్డారు. కాని ఆ పడటం సుబ్బరాజు గమనించకపోవటంవల్ల హాయిగా పాట పాడసాగేడు. ఆ ఉత్సాహంలో రాగం కొంచెం ఉన్నతస్థాయి జేరుకునే సరికి క్రిందవాళ్ళు హడావిడిగా పైకి వచ్చారు.




కొంచెము సేపు ముందు ఆమె ఎంతో ఎక్కువ దగ్గుతో బాధపడిందంటే మీరు నమ్మతారా
అప్పుడు ఆమె గ్లైకోడిన్ ను త్రాగింది. దానితో ఆమె దగ్గు త్వరగా తగ్గిపోయింది.

**దగ్గును అదుపులో పెట్టుటకు గ్లైకోడిన్‌లా ఏమందూ పనిచేయదు !**

ఆధునిక వైద్య శాస్త్రరీత్యా అంగీకారము పొందిన గ్లైకోడిన్ యొక్క ఫార్ములా దగ్గును అన్ని పీడిత భాగములనుండి ఎలా పోగొట్టి మీకు ఉపశమనము కలిగిస్తుందో చూడండి:



**గొంతుకలో—** కఫమును విడదీసి, గొంతుక గరగరలాడుటకు ఉపశమనము కలిగించును

**ఉపిరి తిత్తులలో—** అడ్డుపడిన ద్రవములను, చీమిడిని సడలించి, దగ్గును ఆపును

**మెదడులో—** దగ్గు రిఫ్లెక్సును అదుపులో పెట్టును

**గుండెలో—** బిగుసుకు పోయిన నరములను సడలించి, ఊపిరి సలిపేలా చేయును



**గ్లైకోడిన్**

టెర్పిన్ వసాకా

దగ్గుకు అధికాధికముగా అమ్మకమగుచున్న యింటి మందు

Alembic

అలెంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ లి., బరోడా-3.

everest/352a/ACW tl

'ఏవిటండీ...ఏమయింది! యిప్పటివరకు బాగానే ఉన్నారుగా! ఏదైనా టెలిగ్రాం వచ్చిందా?' అంటూ పరామర్శించారు.

సుబ్బరాజు ఖిక్కమొగం వేశాడు. సాధన చేయకపోయినా ఏదో సరదాగా పాడాడుగాని, రాగం రోదనలా ఉంటుందని అనుకున్నాడా! యింకా నయం! ఈ గోలకు నళిని బయటకురాలేదు.

'ఏమిలేదు లెండి వాళ్ల ఆఫీసులో ఏదో నాటకం ఉంటే మావాడు రిహార్సల్ వేసుకుంటున్నాడు. అంతే' అంటూ సర్ది చెప్పాడు శంకరం. నళిని ఎక్కడ చూస్తుందో అని భయపడుతూ.

'ఓ, అదా! సారీ! మిమ్మల్ని అనవసరంగా డిస్టర్బ్ చేశాం' అని నొచ్చుకుంటూ వెళ్లిపోయారు వాళ్లు.

శంకరానికి వేవేల కృతజ్ఞతలు చెప్పుకున్నాడు సుబ్బరాజు. అంతగాదు బహిరంగంగా ఎప్పుడు పాడగూడదని నిర్ణయించుకున్నాడు.

కాని యిదంతా నళిని గమనించినట్లు వాళ్లకు తెలియదు.

* * *

ఆరోజు విజయదశమి. ఉదయం కార్యక్రమాలన్నీ ముగించుకొని యథాప్రకారంగా

# ఒక తప్పు...

పైకి జేరారు ముగ్గురూ.

తలంటుకొనివచ్చి కురులు ఆరబెట్టుకుంటోంది నళిని. ఆ భంగిమలో ఆమె సొగసు ద్విగుణీకృతమైంది.

సుబ్బరాజుకి ఏదో పద్యం గుర్తొచ్చిందిగాని ధైర్యం చేయలేకపోయాడు.

'మామూలుగా 'లవ్ ఎట్ ఫస్ట్ సైట్' అంటే నాకు నమ్మకం లేదుగాని నళినిని చూచిన తర్వాత ఆ విషయం నిజమనిపిస్తోందిరా' అంటూ సంభాషణ ప్రారంభించాడు గోపాలం నళిని వంకచూస్తూ.

'అవునురా! యిలాంటి సౌందర్యవతులు జీవితంలో ఎప్పుడోగాని తటస్థపడరురా! వాళ్లకోసం ఏ త్యాగమైనా నిస్సంకోచంగా చేయవచ్చురా!' అందుకున్నాడు సుబ్బరాజు.

'స్త్రీలో ఎంతో బలీయమైన ఆకర్షణ ఉందిరా! లేకపోతే ఓ స్త్రీకోసం ఎడ్వర్డు రాజు రాజ్యాన్ని పరిత్యజిస్తాడురా!' అన్నాడు శంకరం.

'రాజ్యమేం ఖర్మ! జీవితాన్ని త్యాగం చేసినవాళ్లు చరిత్రలో ఎంతోమంది ఉన్నారురా!' సమర్థిస్తూ అన్నాడు గోపాలం.

'ఓ స్త్రీ సాహచర్యం కోసం ట్రోజన్ వార్ జరిగిందిరా' వేరే పాయింటు అందుకున్నాడు సుబ్బరాజు.

'నళిని లాంటి స్త్రీ కోసం ప్రపంచ యుద్ధం జరిగినా నేను బాధపడను' దృఢంగా అన్నాడు శంకరం.

వాళ్ల మాటలు యింకా ఎంత దూరం పోయేవో మోహన్‌రావు చొరవ రావటంతో ఆగి పోయాయి.

మోహన్‌రావు వాళ్ల ప్రక్క రూములో ఉంటున్నాడు. యం. బి. బి. యస్. పూర్తి అయి హౌస్ సర్జన్‌గా పని చేస్తున్నాడు. అందంగా, ఆకర్షణీయంగా ఉంటాడు. వెనకాల నా అన్న వాళ్లెవరూ లేరు.

అతనూ బహ్మచారి. తన గొడవేదో గాని యితరుల సంగతి పట్టించుకోడు.

ఆ సమయంలో అతని రాక వాళ్లకు చిరాకు కల్గించింది. వాళ్లు స్వేచ్ఛగా ఏమీ మాట్లాడుకోవటానికి వీలులేక పోయింది. అదివరకు రెండు మూడుసార్లు అతను అలాగే వచ్చి వాళ్లకు బాధ కల్గించాడు.

తమకు నళినికి మధ్య విలనులా ఉన్నాడని మనస్సులో తిట్టుకున్నారు. మోహన రావు కాస్సేపు ఉండి వెళ్లిపోయాడు. ఎవరో ఫ్రెండ్స్ రావటంతో వాళ్లుకూడా క్రిందికి వెళ్లారు.

* * *


పెలవు రోజున ఒక పెద్దమనిషి వాళ్ల రూములోకి ప్రవేశించాడు. ఏభయ్యేళ్లుంటాయి. సాధారణ వేషం. మధ్య తరగతి కుటుంబీకుడులా ఉన్నాడు. ఆయన ఎందుకు వచ్చాడో వాళ్లకు తెలియలేదు. బహుశా ప్రక్క రూము వాళ్లకోసం వచ్చాడేమో అనుకున్నారు.

'ఎవరు కావాలండీ?' వినయంగా అడిగాడు శంకరం.

'సుబ్బరాజు ఎవరు?' గంభీరంగా అడిగాడు ఆయన. సుబ్బరాజు ఆశ్చర్యంగా ఆయన వంక చూశాడు. కాని ఆయన ఎవరైనది గుర్తు రాలేదు.

'నాపేరు రాజారావు' అని నిదానంగా వాళ్లవంక చూశాడు ఆయన.

'ఏదో ఒకరావుతే! యింతకీ అసలు పని ఏమిటో చెప్పడేం ముసలాడు' మనస్సులో గట్టిగా విసుక్కున్నాడు సుబ్బరాజు.



'కలివి మా అమ్మాయి లాగా ...న్నాడు ముసలాయన. ఆటంబాంబు పడింది. అది సుబ్బరాజు మనస్సులో పడటం వలన ఎలాంటి విధ్వంసం జరుగ లేదు. కాని అతను చలించి పోయాడు.

యింకేముంది. తన ప్రేమలేఖ బయట పెడతాడు. తను ఒప్పుకోకపోతే బ్లాక్ మెయిల్ చేస్తాడు. తను పెళ్ళికి ఒప్పుకునే వరకు ఏదైనా చేస్తాడు.

మిగతా యిద్దరిలో కూడా సంచలనం కలిగింది.

ముసలాయన అవేమీ గమనించకుండా చెప్పుకు పోయాడు.

'నా పేరు రాజారావు నాయుడు. నాకు నళిని ఒక్కతే అమ్మాయి. బి. ఏ. ప్యాస యింది. పెళ్ళి చేయాలని ప్రయత్నిస్తున్నాను. కాని కట్నం యిచ్చుకోలేను. అదీ గాక దేముడు ఆమెను చిన్న చూపు చూసాడు. ఆమె మూగది. అందువలన మంచి సంబంధం దొరకలేదు. నేను సాధారణంగా యిక్కడ ఉండను. పనుల మీద అటు యిటూ తిరుగుతూంటాను. నిన్ననే వచ్చాను. సుబ్బరాజు మా అమ్మాయికి రాసిన ఉత్తరం చదివాను. అందులో నళినిని తాను ప్రేమిస్తున్నానని ఆమెకోసం ఏ త్యాగమైనా చేస్తానని యింకా ఏవేవో రాశాడు. వేరే ఏ త్యాగం చేయనక్కరలేదు. మా అమ్మాయిని పెళ్ళి చేసుకొంటే చాలు. నాకు కులగోత్రాల పట్టింపులేదు.'

'ఏమంటావ్' అన్నట్టు సుబ్బరాజు వంక చూశాడు ముసలాయన.

సుబ్బరాజు నీళ్ళు నమల సాగాడు.

'నాకేమీ అభ్యంతరం లేదు. కాని...' అంటూ నసిగాడు.

'ఏమిటి నీ సందేహం చెప్పు!' ఉత్కంఠతో అడిగాడు ముసలాయన.

'ఏమీ లేదు. వాళ్ళమ్మాయిని పెళ్ళి చేసుకుంటే నన్ను ఫారిన్ పంపి చదివిస్తా నన్నాడు మా మేనమామ. అదీగాక నా కొక అంబాసిడర్ కారు, అవీ యిస్తానన్నాడు. మీరు కూడా అందుకు ఒప్పుకుంటే నేను సిద్ధమే' నెమ్మదిగా బయటపెట్టాడు సుబ్బరాజు.

'చాలు, చాలు నీ కోర్కెలు మేము తీర్చనక్కరలేదు. నీవు మా అమ్మాయిని పెళ్ళిచేసుకోనక్కరలేదు. సరే, శంకరం ఎవరు?'

'నేను' అంటూ భయంగా ముందుకు వచ్చాడు.

'నువ్వుకూడ మా అమ్మాయికి ఉత్తరం రాశావు కదూ?'

'అవును!' నెమ్మదిగా సమాధాన మిచ్చాడు శంకరం.

'మా నళినిని పెళ్ళిచేసుకోవటం నీకిష్ట




కుటికురా
ఆయింట్ మెంట్
మీ చర్మాన్నిగురించి
మంచిశ్రద్ధ వహిస్తుంది

కుటికురా ఆయింట్ మెంట్ మొటిమలు, సూరేడుకాయలు మరియు పొక్కులను తొలగించేందుకు మీ చర్మంలో చాలా లోతుకు వెడుతుంది. కాలుట, ఒరసిన లేక పొడి చర్మము, కందిన చర్మము, కోసుకొనుట, పురుగు కాట్లు, గజ్జి మొదలైన చర్మ వ్యాధులకు ఉపశమనము కలిగిస్తుంది. బడలిన శరీరాన్ని ఉత్తేజపరచి మృదువుగా నున్నగా వుండేలా వుంచుతుంది.




**కుటికురా ఆయింట్ మెంట్**

చర్మ రక్షణకు ప్రపంచమంతా ప్రఖ్యాతి పొందింది.

2 సైజులలో లభిస్తోంది

NAS 1108

మేనా?' లేక నీకు కూడా ఫారిన్ ఛాన్సు వగైరా కావాలా?'

'అబ్బే! నా కలాంటిదేమీ అక్కరలేదు. కులగోత్రాలతో నిమిత్తంలేదు.'

'అయితే పెళ్ళికి ఒప్పుకున్నట్టేనా?'

'లేదు. మూగపిల్లని పెళ్ళిచేసుకొని నేను జీవితాంతం బాధపడలేను.

'మరి అలాంటివాడివి ఉత్తరం ఎందుకు రాశావు?' తలవంచుకు కూర్చు న్నాడు శంకరం.

'ఊ! గోపాలం నువ్వేగా?' మూలకు ఒదిగి నుంచున్న అతని వంకచూస్తూ ప్రశ్నించాడు.

'అవునండీ.'

'నీ విషయం ఏమిటి? ఉత్తరంలో రాసినట్టుగా మా అమ్మాయిని పెళ్లి చేసుకుంటావా?'

'కట్నం యివ్వకపోయినా, మూగ పిల్ల యినా నాకు ఫర్వాలేదు. కులం వేరయినా

# ఒక పువ్వు...

నా కిష్టమే'

శంకరం, సుబ్బరాజు నోళ్ళు తెరచుకొని చూస్తున్నారు.

ముసలాయన కుతూహలంగా ముందుకు వంగాడు.

'కాని నా తల్లిదండ్రులు వేరే కులంలో అమ్మాయిని పెళ్లి చేసుకుంటానంటే భరించలేరు వాళ్ళకి వంశప్రతిష్ఠ ముఖ్యం. యీ పెళ్లి చేసుకొని ముసలితనంలో వాళ్ళకు బాధ కల్గించలేను'

ముసలాయన ఉగ్రుడయ్యాడు.

'మరీ ఏమీ తెల్సుకోకుండా ప్రేమించామని, పెళ్లి చేసుకుంటామని ప్రేమలేఖలు ఎందుకు రాశారు? యిన్ని కోర్కెలు, అడ్డంకులు ఉన్నవాళ్ళు అంత ధైర్యంగా ఎందుకు ముందుకు వచ్చారు. ఆడపిల్లల జీవితంతో, ఆటలాడదామనుకున్నారా? అదే మీ చెల్లెళ్లకు జరిగితే మీరు సహించ గలరా?

'యిలాంటి పిచ్చి పిచ్చి వేషాలు వేయకుండా యికనైనా బుద్ధిగా ఉండండి' అంటూ గట్టిగా అరిచాడు ఆయన.

ముగ్గురు తలలు వంచుకొని కూర్చున్నారు. వాళ్ల మొహాల్లో, కళా, కాంతీ లేవు.

వాళ్ల వంక తీక్షణంగా చూస్తూ బయటికి నడిచాడు ఆయన.

అంతలో ప్రక్క రూము మోహనరావు ఎదురుగా వచ్చి ఏదో కాగితం యిచ్చాడు.

'ఏమిటిది?' విసుగ్గా ప్రశ్నించాడు ఆయన.

'ప్రేమ లేఖ, మీకు కాదు మీ అమ్మాయికి.'

'ఎంత ధైర్యం నీకు. నా కూతురికి ప్రేమలేఖ రాసి నా చేతికిస్తావా?'

'అవునండీ! మీ అమ్మాయికి ప్రేమ లేఖ రాసిన వాళ్లను మీరు యింటర్వ్యూ చేస్తున్నారని తెలిసి యిలా చేశాను. మీరు మరోలా భావించకండి!'

'అయితే మా అమ్మాయిని గురించి నీకంతా తెలుసా?'

'అంతా విన్నానండి'

'అయితే మా నళినిని మారేజ్ చేసుకుంటావా?'

అతని ముఖం ప్రసన్నంగా మారింది.

'ఓ నిరభ్యంతరంగా;'

ముగ్గురూ ఆశ్చర్యంతో స్థాణువుల్లా నిలబడిపోయారు.

మోహనరావు ఆ సంబంధం ఎందుకు ఒప్పుకున్నాడో వాళ్లకు అర్థం కాలేదు. అతని మూర్ఖతకు వాళ్ళు నవ్వుకున్నారు

'సరే, అయితే ఒకసారి మా యింటికి రా' అని మోహనరావు భుజం తట్టుతూ వెళ్లిపోయాడు ముసలాయన.

* * *

నళిని తీయని మాటలు వింటూ, ఆమెతో పాటు కారులో జోరుగా తిరుగుతున్న మోహనరావుని చూశాక అతని అదృష్టానికి ఈర్ష్యపడుతూ తమ అవివేకానికి చింతిస్తూ—మీరు చూసిన అమ్మాయిని పెళ్లిచేసుకుంటామంటూ విడివిడిగా ముగ్గురూ తల్లిదండ్రులకి ఉత్తరాలు రాసేశారు!


BOOKS POCKET EMESCO

పుస్తక సమీక్షపోటీ

పుస్తక రూపంలో రు.500/బహుమతులు

మొదటి బహుమతి రు200/-

రెండవ బహుమతి రు100/-

మూడవ బహుమతి రు50/-

రు 10/-చొ॥ 15 అదనపుబహుమతులు-రు150/-

ఎంట్రీల స్వీకారానికి గడువుతేదీ 1968 అక్టోబరు 31

తొలి సంవత్సరం వెలువడిన 50 ఎమెస్కో పాకెట్ బుక్స్ గురించి ఒక పుస్తకం మీదైనా, అంతకన్న ఎక్కువ పుస్తకాలమీదైనాసరే— అనుకూలంగాగాని, ప్రతికూలంగాగాని సకారణమైన సమీక్షలు సాధ్యమైనంత సంగ్రహంగా రాసిపంపండి. ఈ ఎంట్రీలను 'ఆంధ్రజ్యోతి' సంపాదకవర్గం వారు పరీక్షించి ఉత్తమమైన వాటికి పైచెప్పిన 18 బహుమతులు నిర్ణయిస్తారు అంతేగాక బహుమతి పొందిన సమీక్షలు 'ఆంధ్రజ్యోతి' సచిత్రవారపత్రికలో ప్రచురిస్తారు—

ఇతరవివరాలకు: మీదగ్గరలోవున్న పుస్తకవిక్రేతనుగాని- న్యూస్ ఏజంటునిగాని అడగండి - లేదా ఈ కింది అడ్రసుకు రాయండి

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

రాష్ట్రపతిరోడ్ - సికిందరాబాద్